# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి ...

గురువారం 06 ఫిబ్రవరి 2025 , పేజీలు 05

ఆదిలాబాద్ - మంచిర్యాల

సూర్య

www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు.ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడి లు సమన్వయంగా పనిచేసి ఏ ఒక్కరికి విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి, వయసులవారిగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునిరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక షెడ్యూల్ ను ఏర్పరుచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందరికీ అందివ్వాలన్నారు. ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగలపై విస్తృత అవగాహన కల్పించి, ( మిగితా...2లో )

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా


2లో



## కడ్తాల్ వై జంక్షన్ వద్ద అడ్డంకులను తొలగించాలని కలెక్టర్ కు వినతి

**సోన్, ఫిబ్రవరి 5 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కర్తాల్ వై జంక్షన్ వద్ద 44 జాతీయ రహదారిపై నిర్మల్ వెళ్లే మార్గంలో ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు సిమెంటు బెడ్డులను అడ్డుగా పెట్టడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని, అట్టి అడ్డంకులను తొలగింప చేయాలని కలెక్టర్‌కు మండల నాయకులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. అందుకు కలెక్టర్ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని సోన్, మాదాపూర్, పాక్ పట్ల గాంధీనగర్, గంజాల్,



జాఫ్రాపూర్ తదితర గ్రామాల నుండి ప్రతిరోజు అనేకమంది ప్రయాణికులు నిర్మల్ కు వెళుతూ ఉంటారు. కడ్తాల్ వై జంక్షన్ వద్ద రోడ్డు మూసి వేయడం వల్ల, కొండాపూర్ నుంచి తిరిగి వెళ్లడం ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు వెంటనే అడ్డంకులను తొలగించాలని, ప్రయాణికులతో సహకరించాలని మండల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, గంగాధర్, నవీన్, అమృత్, జితేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవను జిల్లాలో విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,05 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ, మున్సిపల్, సంక్షేమం, జిల్లా పరిషత్, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి,ఐ.సి.డి.ఎస్.శాఖల అధికారులు,ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో 1-19 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని లక్ష,67,000 మంది పిల్లలకు ఈ నెల 10వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని, ఈ రోజున అందని విద్యార్థులకు తిరిగి ఈ నెల 17వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

## ప్రధానమంత్రి శ్రీ పథకం కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



2లో

## మాదక ద్రవ్యాల ప్రభావం యువత భవిష్యత్తుకు అవరోధం

### - జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

**మంచిర్యాల,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్ :**

యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్




ఖాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్.ఐ. మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్.ఐ. సుగుణాకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్లతో కలిసి హాజరయ్యారు. ( మిగితా...2లో )

## మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ,05 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని



మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లా మత్స్య శాఖ ద్వారా రాయితీ తో మంజూరైన చేపల సంచార వాహనాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ( మిగితా...2లో )

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10 వ తేదీన మాత్రలు తీసుకొనివారికి 17వ తేదిన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 96 వేల మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు ఉన్నారని తెలిపారు.అనంతరం జిల్లాలో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య చికిత్సల వివరాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా, నర్సాపూర్.జి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఇప్పటివరకు జరిగిన సీజేరియన్, సాధారణ ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరుగుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి



ఆసుపత్రుల్లో అవసరమగు వైద్య పరికరాల, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశాలలో డిఎంహెచ్ఓ రాజేందర్, డిఇఓ పి. రామారావు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మెప్మా పిడి సుభాష్, ఏసిడిపిఓ నాగలక్ష్మి, వైద్యాధికారులు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ నులిపురుగుల దినోత్సవంను

## జిల్లాలో విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలో 100 లక్ష్యాన్ని పూర్తి చేయాలని,ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ విషయంపై జిల్లాలు అన్ని గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో టామ్-టామ్, దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. 2 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలకు సగం మాత్ర, 2-19 వయసు గల పిల్లలకు ఒక మాత్ర అందించాలని, మాత్రలు వేసే సమయంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం,జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి శ్రీ పథకం కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ , 05 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ఎంపికైన ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో చేపట్టిన పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఈగమ్మనియల్‌తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఇంజనీరింగ్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో శాశ్వత ప్రాతిపదికన చేపట్టిన మౌలిక వసతులు,త్రాగునీరు,మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, బాలికల మూత్రశాలల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాల నడుమ నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త ఆబిద్ అలీ, ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### మాదక ద్రవ్యాల ప్రభావం యువత భవిష్యత్తుకు అవరోధం

### - జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ అధికారి మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు



తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి,యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి యాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్జానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త సౌజన్య, జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్కుమార్, సురేష్, సఖి కేంద్రం, పారామెడికల్ రమ, కళాశాల యంత్రాంగం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో క్యాంటీన్లు, మీ సేవ, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల ఫారం, డైరీ ఇతర అనేక అంశాలను పొందుపరిచి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సభ్యురాలు స్వరూపకు మహిళా శక్తి పథకం కింద మంజూరైన వాహనం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళ సభ్యురాలు 4 లక్షల రూపాయలు డౌన్ పేమెంట్ కింద నగదు చెల్లిస్తే ప్రభుత్వం 6 లక్షల రూపాయల రాయితీతో 10 లక్షల రూపాయల విలువ గల వాహనాన్ని మంజూరు చేసిందని తెలిపారు. ఈ వాహనం ద్వారా వివిధ ప్రాంతాలలో చేపలను విక్రయించడం ద్వారా వ్యాపారాన్ని కొనసాగించి ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సెర్ప్ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు చిన్ననాటి నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ద్వారా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ వారు పుస్తక పరిక్రమ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంచార పుస్తక ప్రదర్శన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలు పుస్తక ప్రదర్శనలోని పుస్తకాలు చదవడం తో పాటు, అమ్మా నాన్నలు ఖర్చుల కొరకు ఇచ్చే డబ్బులను పొదుపు చేసి పుస్తకాలు కొనుగోలు చేసి ఇంటివద్ద చదివే అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను కూడా పుస్తకాలు చదవడం ద్వారానే ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు తెలిపారు.సంచార పుస్తక ప్రదర్శన వాహనం జిల్లాలో నాలుగు రోజులు వివిధ పాఠశాలలను సందర్శిస్తుందని,దీనిని ఆయా పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తకమిత్ర సంస్థ అందించిన రూ. 40000ల విలువగల పుస్తకాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పిల్లల్లో సృజనాత్మక రచన పెంపొందించడానికి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కథా రచనపై అవగాహన కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్ అశోక్, దేవ్‌రావులు నిర్వహించారు.పిల్లలచే కథలు రాయించారు. ఇంకను విద్యార్థులకు పుస్తక పఠనం అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి టి.ప్రణీత, మండల విద్యాధికారి సోమయ్య, ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ రెడ్డి, నేషనల్ బుక్ ట్రస్ట్ సమన్వయ కర్తలు అశోక్, దేవ్ రావు, సెక్టోరల్ అధికారి సుజాత్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### శాంతిఖని గనిని ఓపెన్ కాస్ట్ చేసే ప్రయత్నాలను సింగరేణి విరమించుకోవాలి

### - సింగరేణి కోల్బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి శాంతిఖని పాత గనిని ఓపెన్ కాస్ట్ చేసే ప్రయత్నాలను సింగరేణి సంస్థ మానుకోవాలని సింగరేణి కోల్బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాస్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. శాంతిఖని కానీ చుట్టూ ప్రక్కన గల ఆకేనపల్లి, పాత బెల్లంపల్లి, సుబ్బారావు పల్లి, లింగాపూర్, శ్రావణ్ పల్లి, బట్వాన్పల్లి గ్రామాలతో పాటు బెల్లంపల్లి పట్టణం విధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని వారు లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ వనరులను దెబ్బతీసి, భూగర్భ జలాలు అడుగంటిపోయి, ఓపెన్ కాస్ట్ ప్రభావంతో ప్రజలు భూ నిర్వాసితులుగా మారి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులుగా, ప్రమాదంగా ఉంటుందని పేర్కొన్నారు. భూ నిర్వాసితులను ఎన్నో ఏళ్లుగా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వాల అండతో మోసగిస్తూనే ఉందని, ఉమ్మడి సమాఖ్య రాష్ట్రంలో అప్పటి చంద్రబాబు పాలన నుండి నేటి రేవంత్ రెడ్డి పాలన వరకు భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారం, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా జీవించే హక్కును అభివృద్ధి పేరిట హరిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం చెబుతున్న మోసపూరిత మాటలను నమ్మకుండా ప్రభావిత గ్రామాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామాల, పట్టణ ప్రజలు, ఓపెన్ కాస్ట్ విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. శాంతిఖని గని ఓపెన్ కాస్ట్ ను నిలిపి వేసేందుకు కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ బాధ్యతగా స్వీకరించి ఓపెన్ కాస్ట్ చేయకుండా అడ్డుకోవాలని, లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు అని చెప్పుకుంటున్న బెల్లంపల్లి మండల, పట్టణానికి చెందిన నాయకులకు ప్రజల చేతిలో శిక్ష తప్పదని, ఓసి బొందలు సమాధులుగా మారక తప్పదని ఒక ప్రకటనలో ప్రభాస్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ హెచ్చరించారు.

### మాలలను తక్కువ జనాభాగా చిత్రీకరించింది

**తలమడుగు ఫిబ్రవరి 5 సూర్య మెజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను తక్కువ జనాభాగ చిత్రీకరించి మాలలకు అన్యాయం చేస్తుందని మాల సంక్షేమ సంఘం నాయకులు కాడే శ్రీనివాస్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ పై ఆమోదం తెలుపుతూ మాల మాల ఉపకులాలకు కేవలం 5% రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదని రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటుందని మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాళ్ళు చూపించిన జనాభా ప్రాతిపదికన మాలలకు ఇచ్చే రిజర్వేషన్ను కాల్చడం జరిగింది అదేవిధంగా పోలీస్ స్టేషన్లో కూడా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహార్ నాయకులు క్రాంతి కుమార్, గంగన్న,దేవన్న, ఆనంద్ ,రవి, నర్సింలు, చంటి, నవీన్, రాజన్న, రాములు, రమేష్ తదితరులు ఉన్నారు.

# భేటీ బచావో భేటీ పడావో

## -2024 గ్రామీణ కేజీబీవి పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన







**నిర్మల్ ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు.భేటీ బచావో భేటీ పడావో 2024 గ్రామీణ కేజీబీవి పాఠశాలలో బుదవారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. విద్యార్థులచే భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జిఎంకు వినతి పత్రం

**నస్పూర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీరాంపూర్ జిఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ కి వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ భవిష్య నిధి సీఎంపిఎఫ్ 2020-21 నుండి పెండింగ్ లో ఉన్న పట్టికలను సరఫరా చేయుట తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగరీత్యా మరొకరికి అవకాశం కల్పించాలని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకత తో కోట్లాది రూపాయ లు సంస్థ ఆస్తులను కాపాడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదానందం , ఆర్గనైజింగ్ సెక్రటరీ జల్లా తిరుపతి, మిట్టపల్లి మొగిలి, సామల కిషోర్ కుమార్, కుంట రాజు, బొమ్మ కంటి కిషన్, బి ఎం ఎస్ ప్రైవేట్ కార్మికుల సంఘం కన్వీనర్ కలవేన స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ నులి పురుగుల

# దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**



ఈ నెల 10వ తేదిన నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు.ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1 నుండి 19 సంవత్సరాలు కలిగిన పిల్లలు, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 17న మోప్ అప్ డే నిర్వహించి తప్పిపోయిన పిల్లలకు తిరిగి ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. అర్హులైన 1 నుండి 2 సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి చెంచాతో త్రాగించాలని,2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర అందించడం జరుగుతుందన్నారు. 1-19 వయసు గలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.ఈ కార్యక్రమం పుర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు మండల,గ్రామ,వార్డు స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని అర్హులైన పిల్లలకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం టిబి నిక్షయ్ శిభీవ్ పై సమీక్షిస్తూ, జిల్లాలో వందరోజుల టీబి క్యాంపెనింగ్ లో వల్నరబుల్ పాపులేషన్స్‌కి వాహనాల ద్వారా ఎక్స్రే రేకు పంపాలని అన్నారు. ఎపిడెమిక్ సెల్,ఆర్‌బికెఎస్ వాహనాలను 100 రోజుల శిబిరానికి వినియోగించుకోవాలని ఆదేశించారు. అర్బన్ స్లమ్స్, 50 రోజులలో శిబిరాలు జరగని గ్రామాల్లో శిబిరాన్ని నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. టీబి లక్షణాలు అంటే దగ్గు, జ్వరము, ఆయాసం,నీరసం,దగ్గులో రక్తం పడటం,బరువు తగ్గడం,ఆకలి లేకపోవడం,మెడ పైన గడ్డలు రావడం వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించాలని,వెంటనే వారి తెమడ సేకరించి టీబీ టెస్ట్‌కి పంపాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మల్వియా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత, మెడికల్ ఆఫీసర్ లు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధ విహార్ నిర్మాణానికి భూమి పూజా

**సారంగాపూర్, ఫిబ్రవరి05, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని బుద్ద విహార్ నిర్మాణానికి భూమి పూజ బుధవారం చేపట్టారు. పూజ కార్యక్రమం బంతే జీ అశ్వంత్ జిత్



చేతుల మీదుగా జరిగింది. భూమి పూజ అనంతరం బుద్ద విహార్ ఫౌండర్ నక్క రాజన్న మాట్లాడు బుద్ధ సంఘానికి సంబంధించిన వ్యక్తులకు ప్రాముఖ్యత కలిగి, సమాజంలో బుద్ధీ సాధన, శాంతి సామాజిక భాగస్వామ్యం పెంపొందించడానికి దోహదం చేయడమే లక్ష్యంగా నిర్వహించబడిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రదీప్,అరుణ, ప్రవీణ్ గైక్వాడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్.జె.డబ్ల్యు.హెచ్.ఆర్సీ సేవలు అభినందనీయం

### -నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గర్వించదగినవని అని కొనియాడారు.అనంతరం నిర్మల్ జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా వారి కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిపారు.ఆర్గనైజేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం తీసుకు రావడం, ఓటు హక్కుపై, మాదకద్రవ్యాలపై పలు జూనియర్ కమ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా అభినందనీయమని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ద్వారా ఎటువంటి సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ లయన్ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, తెలంగాణ ఉత్తర రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, నిర్మల్ జిల్లా చైర్మన్ రాపర్తి అనుష నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణ రావు పటేల్,ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోట్ పెంటాజీ , వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.




### పశువుల కాపరిని కొట్టడాన్ని నిరసిస్తూ ఆందోళన

**జన్నారం, ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం ఇంధన్ పల్లి లో పశువుల కాపరి గోపాల్ ను ఆ కారణంగా కొట్టిన బీట్ ఆఫీసర్ రుబీనా పై చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేస్తూ బుధవారం పశువులను రోడ్డుపై ఉంచి గ్రామస్తులు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అడవిలో పశువులను మేపుతుండగా బీట్ ఆఫీసర్ రుబీనా వచ్చి బూతులు తిడుతూ కాపరి గోపాల్ పై చేయి చేసుకోవడంతో సమాచారం అందుకున్న గ్రామస్తులు రేంజ్ కార్యాలయానికి తరలివచ్చారు. కొద్దిసేపు అటవీ అధికారులు వ్యవహరించిన తీరు పట్ల అధికారులకు గ్రామస్తులకు వాగ్వివాదం జరిగింది. రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ జోక్యం చేసుకొని గ్రామస్తులను సముదాయించారు. పశువుల కోసం కొంత ఏరియాను కేటాయించడం జరిగిందని అందులోనే పశువులను మేపుకోవాలి అని, కంటికి రెప్పలా కాపాడుకుంటున్న గ్రాస్ ప్లాంట్ లోకి వెళ్లొద్దని ఈ విషయాన్ని అర్థం చేసుకుని సహకరించాలన్నారు. సకాలంలో స్థానిక ఎస్సై రాజవర్ధన్ అక్కడికి చేరుకుని నచ్చ చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.

### విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి

**కుబీర్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం నిగ్వ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిగ్వ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జాడే లక్ష్మణ్ ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్,ఎస్టీయు టీఎస్ అదనపు కార్యదర్శి నాంపల్లి నాగభూషన్,ఉపాధ్యాయులు నరసింహ చారి,రాథోడ్ సురేష్,శ్రీనివాస్,పోశెట్టి,సందీప్ పాల్గొన్నారు.



### సోషల్ మీడియాలో వస్తున్న

# తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

### - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చొరవతోనే నియోజకవర్గానికి రూ. 15 కోట్లు మంజూరు

### - బీఆర్ఎస్ సోషల్ మీడియానాయకులు మజర్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్.**




బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతూ ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వంతో కోట్లాడి ఒప్పించి కన్విన్స్ చేసి నియోజకవర్గ అభివృద్ధికి (సీఆర్ఆర్) ఎస్సి సబ్ ప్లాన్ ద్వారా జీవో నం. 78 లో భాగంగా రూ. 10 కోట్లు అదేవిధంగా స్టసడిఎఫ్ గ్రాంట్లో భాగంగా రూ.5 కోట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చొరవతో మంజూరు అయ్యాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో తప్పుడు లెటర్ పెట్టి చక్కర్లు కొడుతున్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా నిధులు మంజూరు కావని ఇన్నిత జ్ఞానం లేకుండా ఒక లెటర్ క్రియేట్ చేసి షో చేస్తున్నారని అలాంటి తప్పుడు లేటర్లను ప్రజలు నమ్మొద్దని అన్నారు. గత సంవత్సరంలోనే ఎమ్మెల్యే ప్రభుత్వానికి నివేదికలు అందించారని ఎమ్మెల్యే సిఫార్సుతోనే ఎమ్మెల్యే పెట్టిన పనులే బుధవారం రోజు మంజూరు మజార్ మీడియా ముందు తెలిపారు.

### పార్లమెంట్లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణను చేయాలి

### - మాల మహార్ సంఘం నాయకులు

**బోథ్, ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంపై బోథ్ మండల కేంద్రంలో బుధవారం మాల మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది. మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్కరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి వర్గీకరణ చేయాలని కోరారు. 2025సం. లో ప్రవేశపెట్టినటువంటి వర్గీకరణ బిల్లు పత్రాలను దగ్ధం చేసి మాల మహా సంక్షేమ సంఘం తరఫున నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహార్ సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న, ఉపాధ్యక్షుడు సందీప్, కోశాధికారి బోడ లక్ష్మణ్,బోథ్ గ్రామ కమిటీ అధ్యక్షులు సురేందర్,ఉపాధ్యక్షులు ఊషన్న,సోనాల గ్రామ కమిటీ కార్యదర్శి అమృత్ రావ్ పాటీల్,కనుగుట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు కొటాటి స్వామి,కుస్లాపూర్ అధ్యక్షులు భూమేష్,పొచ్చెర గ్రామ కమిటీ సభ్యులు ఎర్ల రమేష్, సాగర్, స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

### అటవీ అధికారుల తీరును నిరసిస్తూ జన్నారంలో బంద్ సక్సెస్

**జన్నారం, ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**

అటవీ అధికారులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం జన్నారంలో చేపట్టిన బంధు సక్సెస్ అయ్యింది. జన్నారం మండలం తపాలాపూర్, కలమడుగు అటవీ చెక్ పోస్టుల వద్ద అన్ని రకాల వాహనాలను రకరకాల కారణాలతో నిలిపివేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని దాంతో జన్నారం, కడం, ఉట్నూర్, ఆదిలాబాద్ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అఖిలపక్షం నాయకులు మండిపడ్డారు. స్థానికులకు ఆధార్ కార్డు చూపిస్తే చెక్ పోస్టల వద్ద వదిలిపెడతామని ఇతర ప్రాంతాల వారి వాహనాలను అనుమతించబోమని తేల్చి చెప్పడంతో జన్నారం మండల ప్రజలు పార్టీలకతీతంగా ఒకటై పోరాటమే మార్గమని ఆలోచనతో బందుకు పిలుపునిచ్చారు. అధికారుల నుంచి స్పందన రాకుంటే దేనికైనా వెనకాడ బోమని నాయకులు ఖచ్చితంగా చెప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఉదయం నుంచి జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు రాజ వర్ధన్, ఉదయ్ కుమార్, పోచంపల్లి సతీష్లతో పాటు భారీగా పోలీసులు మోహరించారు. వ్యాపార సంస్థలు, హెూటల్లు, విద్యాసంస్థలు బందు పాటించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేని యడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.



# వనం విడిచి జనంలోకి రా బిడ్డ..!

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

బిడ్డా పుష్పవ్వ అందరిని విడిచి అడవిలోకి వెళ్ళపోయావు. నా ఆరోగ్యం పూర్తిగా మంచిగ లేదు. మీ అయ్య, అన్న పోయి పుట్టడు దుఃఖంలో ఉన్నాము. ఆరోగ్యం మంచిగా లేదు మమ్మల్ని ఎవరు చూసుకుంటారు. నువ్వు వెళ్లినప్పటి నుండి ఏడవని రోజు లేదు, బాధపడని సందర్భం లేదు, ఎక్కడున్నావో తెల్వదు, ఏం చేస్తున్నావో తెల్వదు. ఊరంతా పిల్లాపాపలతో సంతోషంగా జీవిస్తుంటే నువ్వే గుర్తుకొస్తున్నావు బిడ్డ. అందరి కోసం 20 ఏళు మాకు దూరమయ్యావు. ఇప్పటికైనా నాకోసం, మీ అన్న కోసం ఇంటికి రా బిడ్డా.. అంటూ పుష్ప తల్లి ఆవుల మల్లమ్మ రోధించారు.

**అజ్ఞాతం వీడి జనజీవ స్రవంతిలో కలవండి!**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్‌లతో కలిసి వెళ్లి బెల్లంపల్లి మండలం చంద్రవేల్లి గ్రామం జాడి పుష్ప, జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మతో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు,నిత్యావసర సరకులను పోలీసు అధికారులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జాడి పుష్ప, జాడి వెంకటిలు మావోయిస్టు దంపతులు 1999లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో 17 మంది అగ్రనేతలు మావోయిస్టు పార్టీలో ఉన్నారని,జాడి పుష్ప, వెంకటి వీరితో పాటు 17 మంది అగ్రనేతలు పోలీసులకు లొంగిపోతే భద్రంగా వారిని ఇంటికి అప్పగిస్తామని,మీడియాతో కానీ ఎవరితోనైనా సరెండర్‌కు ముందుకు వస్తే వారి ప్రాణాలకు ఎలాంటి హాని లేకుండా అక్కున చేర్చుకుంటామని హామీ ఇచ్చారు.వనం వీడి జనంలోకి వచ్చేలా కుటుంబ సభ్యులు చూడాలని, లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని,పుష్ప తల్లి మల్లమ్మ,అన్న ఆవుల గంగారాంలతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుండి మావోయిస్టు



పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని, ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని,ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హత మయ్యారని, అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ తో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషిచేస్తామని పోలీస్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజలొద్దీన్,తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### 10న ముఖ్యమంత్రిని కలవనున్న మాలి మహా సంఘ నేతలు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 5:-సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారతీయ మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాస్ రావు పాటిల్ నేతృత్వంలోని 30 మంది తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర నేతలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాదులో కలిసి ఘనంగా సన్మానించనున్నట్లు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే తెలిపారు.భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించి జనవరి 3, 2025న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నందుకు కృతజ్ఞతగా జాతీయ స్థాయి నేతలతో పాటు రాష్ట్రస్థాయి, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి యువజన, మహిళ సంఘాల నేతలు 9వ తేదీన ఆదిలాబాద్ లో జరిగే "మాలి మహా సమ్మేళనం" ఎన్నికల్లో పాల్గొని అవి పూర్తయ్యాక రాత్రి హైదరాబాద్ బయలుదేరి పదవ తేదీన ముఖ్యమంత్రిని కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే తలపాగా, ఫులే దంపతుల చిత్రపటాలను బహుకరించి ఘనంగా సన్మానించనున్నారు మరియు మా లీల సామాజిక న్యాయ సమస్యలపై ముఖ్యమంత్రికి వివరించి వినతి పత్రం అందించనున్నారు. సన్మానించే వారిలో ముఖ్యంగా సావిత్రిబాయి పూలే వారసులు డాక్టర్ దిలీప్ నేవసే, కార్యనిర్వాహక అధ్యక్షులు శివదాస్ మహాజన్, జాతీయ కార్యవర్గ సభ్యులు భగవంత రావు కొట్రంగే, మాలి మహా సంఘం గుజరాత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ రావు పూలే, మహారాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజేంద్ర మహాడోలే, మధ్యప్రదేశ్ అధ్యక్షులు కైలాస్ వాగేలా, మహిళా భాగం రాష్ట్ర అధ్యక్షురాలు వినోద నాగోషే నూతనంగా ఎన్నుకోబడ్డ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు, ఆదిలాబాద్, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో జిఎం సేఫ్టీ పర్యటన

### - ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

### - జిఎం సేఫ్టీ (కార్పోరేట్) చింతల శ్రీనివాస్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియాలో జిఎం సేఫ్టీ (కార్పోరేట్) చింతల శ్రీనివాస్ బుధవారం పర్యటించారు.గోలేటిలోని జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకున్న ఆయనను ఏరియా అధికారులు సన్మానించి మొక్కను



బహూకరించారు. అనంతరం ఖైరిగుర ఉపరితల గనికి చేరుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో అధికారులు సన్మానించారు. ప్రాజెక్ట్ ఉత్పత్తి వివరాలను బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం. శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఉపరితల గనిలోకి చేరుకొని రక్షణ చర్యలను చూసారు. ఆఫ్ లోడింగ్,సింగరేణి పర్యవేక్షకులకు పలు సూచనలు,సలహాలు చేసారు. అంతర్గత డంపులు, బొగ్గు బెంచ్‌లను పరిశీలించారు. ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం (సేఫ్టీ) కె.రఘు కుమార్, ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్,పీఈ వీరన్న,మేనేజర్ జే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను

# క్రమబద్దీకరణ చేయాలి

### -కార్మిక సంఘాల జె ఏ సి.

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి,డి.బ్రహ్మనదం ఐ ఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ రద్దు చేయాలి.నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి మార్గం చూపలేదు.కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికుల క్రమబద్దీకరణకు చర్యలు ఎంత మాత్రం లేవు.రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పునకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.పెరుగుతున్న నిత్యవసర సరుకుల అధిక ధరలు తగ్గించాలి.రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలి.స్కీం వర్కర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలి.సహజ సంపదలను కాపాడాలి.కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణమాఫీలు చేసే ఈ ప్రభుత్వం శ్రమజీవులకు సంపద సృష్టికర్తలకు వేతనాలు పెంచాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యమంలో ఏఐటీయూసీ ఖలిందర్ ఆలీ ఖాన్,మిట్టపల్లి పౌలు,రాయమల్లు,మహేష్.సీఐటీయూ ప్రకాష్,సాయి తేజ,సాగర్ ఐ ఫ్ టీ యూ ఎండీ జాఫర్,రాజేశం,సురేందర్,సయ్యద్‌లు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లలో కమ్మని ఆహారం, అమ్మలాంటి అనురాగం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లలో కమ్మని ఆహారం, అమ్మలాంటి అనురాగం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మందమరి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బుధవారం ప్రారంభించి ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన భోజనాలు అందించి వ్యాపారాలు వృద్ధి చేసుకోవాలని, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని కోరారు. మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అల్పాహారం భోజనం రుచికరంగా అందించి వ్యాపారాలను విస్తరించాలన్నారు. ముఖ్యంగా క్యాంటీన్లో తయారు చేసిన వంటకాలను హోమ్ డెలివరీ చేసి వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు హైదరాబాద్ లో తెలంగాణ వంటకాలపై తగిన శిక్షణ ఇప్పించడం జరిగిందని శిక్షణ పొందిన మహిళలు రుచికరమైన వంటకాలను అందించి ప్రజల ఆదరాభిమానాలు పొందాల న్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకుగాను ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసిందని ఎప్పటికే జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్లాంటిని ప్రారంభించగా నాణ్యమైన వంటకాలు ప్రజలకు అందిస్తున్నారన్నారని తెలిపారు. అదే స్థాయిలో మందమర్రి పట్టణంలో ప్రారంభించిన క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం వంటకాలను అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎస్ కిషన్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, తహసిల్దార్ సతీష్ కుమార్, తహసిల్దార్ మండల పరిషత్ కార్యాలయాల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీ ఎన్నిక

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాబాపూర్ ఆశ్రమ పాఠశాలలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధికారులు తాసిల్దార్ మనవార్ షరీఫ్, ఎంఈఓ జయరాజ్, ఎస్ఐ ఇస్లావత్ నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులుగా సత్పుతి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా లాట్కరి శంకర్, కోశాధికారిగా (ట్రెసరీ) కోటా సాయి కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని చౌదరి హరి, ఎల్ములే మహేష్, దొంగ్రె సదాశివ్, దుబ్బుల కిరణ్,



మహేష్, చౌదరి చంద్ర శేఖర్, నవీన్ గౌడ్,దుర్గం విజయ్, చౌదరి లక్ష్మణ్ లను కమిటీ సభ్యులుగా బుధవారం ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సత్పుతి తిరుపతి మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలం ఏర్పాటు అయ్యి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న పత్రికా విలేకరులకు ప్రెస్ క్లబ్ లేనందున ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే అధికారులు స్పందించి నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు భూమినీ కేటాయించి భవనం మంజూరుకు నిధులు విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని అలాగే పత్రికా విలేకరులకు మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఉన్నత అధికారులను కోరారు. అధికారులు మాట్లాడుతూ పత్రిక విలేకరులకు ప్రెస్ క్లబ్ అలాగే ఇళ్ల స్థలాలు వచ్చేలా పై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ దుబ్బులు నానయ్య మాట్లాడుతూ పత్రిక విలేకరులకు మండలంలో ప్రెస్ క్లబ్ మంజూరు కొరకు ఎమ్మెల్సీ దండేవిటల్తో మాట్లాడి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీటిసి సభ్యులు ఎలుములే మల్లయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో మాట్లాడి మండలంలో ప్రెస్ క్లబ్ పత్రిక విలేకరులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా మాట్లాడుతానన్నారు. మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, పత్రిక విలేకరులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా ఎప్పై అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎంఈఓ జయరాజ్ మాట్లాడుతూ పత్రికా విలేకరులు అన్ని విధాలుగా అటు ప్రజలకు ఇటు అధికారులకు, రాజకీయ నాయకులకు వారధిగా ఉంటూ ఎన్ని సమస్యలు ఎదురైనా స్నేహభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు తొంట్రే శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు ఉమా మహేష్, భింకరి నారాయణ, బిజెపి మండల అధ్యక్షులు డోకే రామన్న, నాయకులు పురుషోత్తం చారి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలి - జిఎం సేఫ్టీ కార్పొరేట్ సిహెచ్ శ్రీనివాస్

**మందమర్రి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి కృషి చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని జిఎం సేఫ్టీ కార్పొరేట్ సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఏరియాలోని కేకే ఓసిపిని బుధవారం సందర్శించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలు పాటించి విధులు నిర్వహించా లన్నారు.నా రక్షణ నాదే బాధ్యత అలాగే నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా మనకు మనమే స్వతహాగా రక్షణ పొందాలన్నారు. పని స్థలాలలో తొందరపాటుతనంతో చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయ న్నారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించాలని సూచించారు. సూపర్వైజర్లు ముందుగా పని స్థలాలను పర్యవేక్షించిన అనంతరం పనులు అప్పగించాలన్నారు. ప్రతి ఒక్కరు సంస్థ తమదనే భావనతో పని చేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని స్పష్టం చేశారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించాలన్నారు. కేకే ఓసిపి సందర్శనకు వచ్చిన సేఫ్టీ జియం కార్పొరేట్ ఏరియా జిఎం దేవేందర్ మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్,కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం మల్లయ్య, ఏఎస్ఓ ఎంరవీందర్, ఇంచార్జ్ కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇన్చార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్,సేఫ్టీ ఆఫీసర్ కుష్వా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

**మందమర్రి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాజలింగు ను పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహా దారులు నక్క తిరుపతి, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి, నక్క పవన్, ప్రచార కార్యదర్శి రామసాని సురేందర్, చింతకింది రవి, జాడి ముకుందం, సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ లను నమ్మించి మోసం చెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం- తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి

**భైంసా టౌన్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

బీసీల కుల గణన సర్వే రిపోర్ట్ పూర్తిగా తప్పులా తడక అని తెలంగాణ, బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి కాంగ్రెన్ ప్రభుత్వంపై విరుచక,, పడ్డారు.2014లోసమగ్ర కుటుంబ సర్వేలో 51. శాతం ఉంటె 2024లొ 46. శాతం ఎలా ఉంటారని అంటె రెడ్డిల పాలనలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా బీసీలు చైతన్యం కాకుంటే సకల సామజిక రంగాల్లో బీసీ లకు మోసం దగా జరుగుతూనే ఉంటుంది. కావున ఇకనైనా బీసీలమీద కాంగ్రెస్ ప్రభుత్వంకు నిజాయితీ చిత్త శుద్ధి ఉంటె బీసీల వాస్తవ జనాభాను ప్రకటించి 55. శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని డిమాండు, చేశారు. లేని ఎడల రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగాఓడించి తీరుతామని సుంకెట పోశెట్టి హెచ్చరించారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు

**కాసిపేట,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి డివిజన్ లోని కాసిపేట మొదటి గనిలో బుధవారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను గని మేనేజర్ భూశంకరయ్య అందజేశారు. ఉత్పత్తి, ఫిల్లింగ్ ,రవాణాలో సి



రిలే ప్రథమ స్థానం, ఏ రిలే ద్వితీయ స్థానం సాధించగా, సి రిలే , జనరల్ షిఫ్ట్ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు, రెండవ షిఫ్ట్ లో ఉత్తమ కనబరిచిన మొత్తం 64 మంది ఉద్యోగులను గుర్తించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ మార్చి నెల వరకు ప్రతి నెల ఉద్యోగులు కనీసం 22 మస్టర్లు చేసి బొగ్గు రవాణాలో లక్ష్యాన్ని చేరుకున్నట్లయితే మరింత ప్రోత్సాహక బహుమతులు కంపెనీ అందజేయడం జరుగుతుందని కావున ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు. కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం

**మందమర్రి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ పట్టణంలో వివిధ దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటు పాత్రికేయులుగా పనిచేస్తూ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఎవరికీ ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించి జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని లక్ష్మి టాకీస్ చౌరస్తా లో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు.కుల సర్వేని మంగళవారం అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి,టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంపిణీ చేసిన సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సమేళనం విజయవంతం చేయాలి

**కాసిపేట , ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ 12 వ వార్షికోత్సవ కవుల, కళాకారుల సమ్మేళనం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 11 వ తేదిన నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చొప్పదండి కిషన్ పిలుపునిచ్చారు. ఈ సభకు మంత్రి సీతక్క, వెన్నెలక్క, అంతడపుల నాగరాజు, ఏపూరి సోమన్న తదితరులు హాజరవుతున్నట్లు అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కళాకారుల సమ్మేళనానికి జిల్లా కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.